# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

మంగళవారం | 25 | ఆగస్టు | 2026 | పేజీలు: 9


## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

3 లో



పి.మీరాహుస్సేన్ ఖాన్

- అత్యంత పారదర్శకంగా నోటీసులపై విచారణ
- వాస్తవ నిర్ధారణ తర్వాతే నిర్ణయం.. ఓటర్లకు భరోసా
- ఓటుహక్కు పరిరక్షణ కోసమే సర్ సమగ్ర ప్రక్రియ
- ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు నమోదుకూ అవకాశం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

4 లో

-విజయవాడ, మనంబ్యూరో





# నోటీసు జారీ..
# ఓటు తొలగింపు కాదు..



## ప్రతి మొక్కను కాపాడాలి

8 లో

- గ్రీన్ గుంటూర్‌కు ప్రజలు సహకరించాలి
- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి
- త్వరలో ఆడిట్ నిర్వహిస్తాం
- కలెక్టర్ సాయి కాంత్ వర్మ

## నిజమైన పరిష్కారమే.. నిబద్ధతకు నిదర్శనం

6 లో

- కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సాకారం కావాలి
- ప్రజల సంతృప్తే ఫిర్యాదు పరిష్కారానికి అసలైన కొలమానం
- జిల్లాస్థాయి ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్‌కు 192 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



# ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ బెదిరింపులు

- **నేరపూరిత బెదిరింపులతో కూడిన వసూళ్ల కేసులో నిందితుడు ఉపయోగించిన వాహనం స్వాధీనం**
- **కారులో తుపాకి ఉందని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవము గమనించ గలరు**



**మైలవరం ఆగష్టు 24 మనం న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి లో మెయిన్ రోడ్డు లోని ఒక హోటల్ కు ఒక వ్యక్తి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అని చెప్పు కుంటూ మరో వ్యక్తితో వచ్చి అక్కడి వంటగదిని తనిఖీ చేసి ఆహార నమూ నాలను సేకరించినట్లు తరువాత సదరు వ్యక్తి యొక్క కారు (ఏపీ 16డి క్యూ 3479)లో ఫిర్యాదిని కూర్చోబెట్టుకుని హోటల్ ను సీజ్ చేస్తామని, తనిఖీ సమయంలో తీసిన ఫోటోలు / వీడియోలను మీడియాలో ప్రచారం చేస్తా మని డబ్బులు డిమాండ్ చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్రిమినల్ . నెంబర్ 222 /2026, సెక్షన్లు: 308(2), 351(2) బి ఎన్ ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తులో బాగంగా సదరు కారు వివరాలను ఆధునిక టెక్నాలజీ సూరక్షా 360 సి. సి. కెమెరాలలో పొందు పరచడం జరిగింది. ఈ క్రమంలో సదరు కారు నున్న ప్రాతంలోని ఉన్నట్లు అలర్ట్ రావడంతో వెంటనే పోలీస్ వారు అప్రమత్తమై అక్కడ కు వెళ్ళేసరికి పోలీస్ వారి రాకను గమనించిన ముద్దాయి కారును వదిలేసి పారిపోయాడు. ఈ క్రమం లో సదరు కారును స్వాదీనం చేసుకుని తనిఖీ చేస్తున్న క్రమంలో పోలీసులకు తుపాకీ లాంటి ఒక బొమ్మ పిస్టల్ లభించిం ది. దానిని పరిశీలించగా అది ఒక తుపాకి మోడల్ లో ఉన్న సిగరెట్ లైటర్ మాత్రమే, అంతేగానీ నిజమైన తుపాకి కాదు ఇది ఒక తుపాకి మోడల్ లో ఉన్న సిగరెట్ లైటర్. సదరు ఘటనపై దర్యాప్తు కొన సాగుతుంది. ముద్దాయి అయిన కుంభా గోవిందు వజ్రం ను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కొన్ని సోషల్ మీడియా లలో మరియు టి. వి. ఛానెల్స్ లలో కారులో నిజమైన తుపాకీ దొరికిందని అసత్య ప్రచారాలు జరుగు తున్నాయి. ఇది కేవలం తుపాకి మోడల్ లో ఉన్న సిగరెట్ లైటర్ మాత్రమే అని తెలియజేస్తున్నామని గమనించగలరు.

# విలేకరి పేరుతో(ముసుగులో) పలు ప్రాంతాల్లో దందాలు

- **తాను ప్రెస్ రిపోర్టర్ నని చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్న కుంభ గోవిందు అలియాస్ వజ్రం**



**మైలవరం, ఆగష్టు 24 మనం న్యూస్ :** స్థానిక మండలం, అనంత వరం గ్రామానికి చెందిన బాణావతి కృష్ణ, తండ్రి: బాలు, వయస్సు: 34 సంవత్సరాలు, కులం: ఎస్టీ - సుగాలి, మేకలను పెంచుతూ, వాటిని విక్రయించడం ద్వారా జీవనం సాగిస్తున్నాడు. సుమారు రెండు సంవత్సరా ల క్రితం గ్రామానికి చెందిన కుంభ గోవిందు అలియాస్ వజ్రం అనే వ్యక్తి తాను విలేకరిగా పనిచేస్తున్నానని, స్థానికంగా రెండు చికెన్ /మటన్ షాపులు కూడా నిర్వహిస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. ఈ పరిచయంతో మేక పోతులు కావాలని కోరగా, మొదటి సారి ఫిర్యాదు దారుని వద్ద నుండి 7 మేకపోతులను తీసుకొని నగదు చెల్లించినట్లు అదే నమ్మకంతో రెండవసారి కుంభ గోవిందు అలియాస్ వజ్రం ఫిర్యాదుదారుని వద్ద నుండి 9 మేకపోతులను తీసుకొని, వాటి మొత్తం విలువ సుమారు రూ. 70,000/-గా ఉన్నప్పటికీ, డబ్బులు పూర్తిగా చెల్లించ కుండా తర్వాత ఇస్తాను, రేపు ఇస్తాను అంటూ కాల యాపన చేస్తూ డబ్బులు చెల్లించకుండా మోసం చేసినట్లు డబ్బులు తిరిగి చెల్లించాలని ఫిర్యాదు దారుడు పలుమార్లు అడగగా, తాను ప్రెస్ రిపోర్టర్ నని, తననే డబ్బులు అడుగుతావా అంటూ బెదిరించడంతో పాటు, తనపై కేసులు పెట్టిస్తానని భయపెట్టినట్లు, డబ్బులు అడిగిన సందర్భాల్లో పెద్దగా కేకలు వేస్తూ భయభ్రాంతులకు గురిచేసినట్లు ఫిర్యాదు దారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కుంభ గోవిందు అలియాస్ వజ్రంపై కేసు నమోదు చేసి, దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాలు మరియు సాక్ష్యాధారాల ఆధారంగా సంబంధిత వ్యక్తిపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

# హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు పౌష్టికాహారం పంపిణీ



**గాంధీనగర్, ఆగస్టు 24 మనం న్యూస్:** హెచ్ఐవీ/ఎయిడ్స్తో జీవిస్తున్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి ఆరోగ్యం సంక్షేమానికి తోడ్పాటునందించే లక్ష్యంతో నవజీవన్ బాల భవన్, విజయవాడ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా అడిషనల్ జిల్లా మెడికల్ ఆఫీసర్ మరియు జిల్లా లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ బి. భాను నాయక్ మాట్లాడుతూ హెచ్ఐవీతో జీవిస్తున్న వారు ఎలాంటి భయాందోళనలకు, నిరాశకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ మానసిక ధైర్యంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచే సేవా సంస్థలు, దాతృత్వ హృదయం కలిగిన వ్యక్తులు ఎంతో అవసరమని డాక్టర్ భాను నాయక్ అన్నారు. డాన్ బోస్కో నవజీవన్ సంస్థ ప్రతి నెలా హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, కుటుంబాల జీవనోపాధికి సహాయపడే చిన్నచిన్న వ్యాపారాలకు తోడ్పాటు అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, కుటుంబాల్లోని పిల్లల విద్యకు సహాయం చేయడం వంటి సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త మరియు ప్రాజెక్ట్ కన్సల్టెంట్ బోడె ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవీతో జీవిస్తున్న కుటుంబాలకు కేవలం వైద్య సహాయం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యం, సామాజిక భరోసా, జీవనోపాధి మరియు పిల్లల విద్య వంటి అంశాల్లో కూడా నిరంతర సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఫాదర్ ఎస్. మర్రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రతి నెలా పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుటుంబాల్లోని బాలబాలికల విద్యకు సహాయం చేయడం, అవసరమైన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, మేము మీకు తోడుగా ఉన్నాము అనే భరోసాను కల్పిస్తూ వారికి మానసిక ధైర్యాన్ని అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని చెప్పారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారు ఏ ఆర్ టి మందులను వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. శారీరక బలాన్ని పెంపొందించుకోవడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని, అందుకే సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్లు షేక్. నజ్మా, ఎన్. దేవమణి, వాలంటీర్లు హైమావతి, దుర్గా, రాణి, పాల్గొన్నారు.

## ఆక్వా ఫీ గోద్రేజ్ ఆగ్రోవెట్ ఫోకస్ రెండంకెల వృద్ధే లక్ష్యం

**గాంధీనగర్ ఆగస్టు 24 మనం న్యూస్:** ఆక్వా ఫీడ్ వ్యాపారాన్ని మరింత విస్తరించి, బలోపేతం చేయాలని గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ వ్యూహాత్మకంగా నిర్ణయించింది. ఇందులో భాగంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు పరిశోధన, అభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణల్లో పెట్టుబడులను పెంచనున్నట్లు తెలిపింది. ఆక్వాకల్చర్ రైతులకు నాణ్యమైన దాణా అందిస్తూ, మేత వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, దిగుబడులు, లాభదాయకతను పెంచడమే లక్ష్యమని పేర్కొంది. చేపల మేత వ్యాపారం తమ యానిమల్ న్యూట్రిషన్ విభాగంలో కీలక ప్రాధాన్యతగా మారిందని గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా తెలిపారు. ఆక్వా ఫీడ్ వ్యాపారంలో రెండంకెల వృద్ధిని సాధించేందుకు పెట్టుబడులు, కొత్త సాంకేతికత, ఆర్అండ్డీపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ రంగంలో అపారమైన అవకాశాలున్నాయని, వాటిని సుస్థిర పద్ధతిలో అందిపుచ్చుకునేందుకు సంస్థ కట్టుబడి ఉందన్నారు. డిస్ట్రిబ్యూటర్ నెట్వర్క్ను మరింత బలోపేతం చేయడంలో భాగంగా 'దృష్టికోన్' యాప్ను మెరుగైన వెర్షన్లో అందుబాటులోకి తెచ్చింది. డిస్ట్రిబ్యూటర్లతో అనుసంధానం, సహకారం, సేవలను మరింత సమర్థంగా అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపింది. నాణ్యత, సేవ, విలువ ఆధారిత పరిష్కారాలే దీర్ఘకాలిక విజయానికి పునాదులని యానిమల్ న్యూట్రిషన్ బిజినెస్ సీఈఓ క్యాప్టెన్ ఎ.వై. రాజేంద్ర పేర్కొన్నారు.

## బయోస్టాట్ సంస్థ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల

**కంచికచర్ల ఆగస్టు 24(మనం న్యూస్):** కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10వతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బయోస్టాట్ ఆదర్యంలోఉపకార వేతనాలు పంపిణి కార్యక్రమం జరిగింది.ఉత్తమ ప్రతిభ రాణిస్తున్న ఒక్కొక్కరికి రూ.3 వేల రూపాయలు చొప్పున 10 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ. 30 వేల రూపాయలు చొప్పున ఉపకార వేతనాలను ఆ కంపేనీ ప్రతినిధులు అర్ ఎమ్ టి. వేణుగోపాలరెడ్డి, ఎరువాక డిస్టిబ్యూటర్ సుబ్బారావు, ప్రముఖ కంచికచర్ల నంది సీడ్స్ ఎరువుల దుకాణ యజమాని గోగినేని రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మీ, కంపెనీ ప్రతినిధి కే.సురేష్ తదీతరులు పాల్గొన్నారు




# కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**గాంధీనగర్ ఆగస్టు 24 మనం న్యూస్:** కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో నల్ల రిబ్బన్లతో శాంతియుత నిరసన చేపట్టారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలని, పరస్పర అంగీకారంతో బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు వెంటనే ఎక్స్గ్రేషియా అందించాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లపై హెచ్ఓడీలు, డీసీహెచ్, డీపీహెచ్, జీజీహెచ్ సూపరింటెండెంట్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు జేఏసీ ప్రతినిధులు



తెలిపారు. రోగుల సేవలకు అంతరాయం కలగకుండా లంచ్ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనతో పాటు సెప్టెంబర్ 8 వరకు ప్రతిరోజూ గంటపాటు ధర్నాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆన్లైన్ సేవలు, ఈహెచ్ఆర్, ఆప్కాస్ వంటి వర్క్షట్డౌన్ కార్యక్రమాలను చేపడతామని, అవసరమైతే పెన్డౌన్ నిరసనకు కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు. అత్యవసర వైద్య సేవలకు, రోగుల రక్షణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జేఏసీ నిర్ణయం మేరకు శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జేఏసీ, విజయవాడ ప్రభుత్వాసుపత్రి స్టాఫ్ నర్సులు, పారామెడికల్ ఉద్యోగులు కిషోర్, పద్మ, రాగసుధ, జ్యోతి, శివ నాంచారయ్య, కస్తూరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి




▶▶ జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ

**గుంటూరు, ఆగస్టు 24 (మనం ప్రతినిధి):** జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి,ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, తో పాటు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ,డీఆర్వో షేక్ ఖాజావలి, డి పి ఓ సాయికుమార్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ,అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.పీజీఆర్ఎస్కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధమైన పరిష్కారం

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా చర్యలు

▶▶ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**గుంటూరు ఆగస్టు 24 (మనంప్రతినిధి):** పి జి ఆర్ ఎస్ లో 180 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ,నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశాలు.ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ తనం కలిగిన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్. ద్వారా అందే ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఎస్పీ 180 ఫిర్యాదులను స్వయంగా, అలాగే ఇతర పోలీస్ అధికారుల ద్వారా స్వీకరించి, ఒక్కో వినతిని పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షికంగా విచారణ జరిపి,వాస్తవాలను నిర్ధారించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అందిన ఫిర్యాదులను వెంటనే ఆన్లైన్ విధానంలో సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి,నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. ఫర్యాదు పరిష్కారమైన అనంతరం సంబంధిత ఫిర్యాదుదారునికి సమాచారం అందించి,వారి అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే పిటిషన్ను ముగించాలని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలకే పరిమితం కాకుండా, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతతో, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదుల నమోదు, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియల్లో జిల్లా పోలీస్ సిబ్బంది సహకారం అందించి, తమ సమస్యలను సులభంగా తెలియజేసే అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా గుంటూరులోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్,సాయినగర్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ అభినందించారు .దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వృద్ధులు, నిరుపేదలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని పేర్కొంటూ ట్రస్ట్ ప్రతినిధులను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ,అదనపు ఎస్పీ రమణమూర్తి, ఉమెన్ పి ఎస్ డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి సిసిఎస్ డిఎస్పి శివాజీ, పి జి ఆర్ ఎస్ సీఐ బిలాలుద్దీన్తో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పలు సమస్యలపై ధర్నా నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి

**గుంటూరు, ఆగస్టు24( మనంప్రతినిధి):** దళితహక్కుల పోరాట సమితి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి వి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ యాకోబు,పాల్గొని వారు మాట్లాడుతూ.దళిత గిరిజన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలని సమాజంలో ఆర్థిక అసమానతులను తొలగించాలని.మన రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని 2013 అప్పటి ప్రభుత్వం తీసుకు వచ్చిందని నాటి నుండి నేటి వరకు ఉన్న ప్రభుత్వాలు చట్టాన్ని అమలు చేయడంలో విఫలం చెందారని. ఇప్పటికైనా ఎస్సీ ,ఎస్టీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు జరపాలని డిమాండ్ చేయడం జరిగింది.అంతేకాకుండా ఎస్సీ, బీసీ, మైనారిటీ,ఓసి, ఎస్టి, కార్పొరేషన్ల లో నిధులను ఆయా వర్గాల సంబంధించిన పేదలకు సబ్సిడీ ద్వారా రుణాలను మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో మిర్యాల కోటేశ్వరరావు,డిహెచ్పిఎస్ జిల్లా ఇన్చార్జి కాబోతూ ఈశ్వరరావు,గుర్రంకొండ సత్యానందం, షేక్ గౌస్, సిపిఐ నాయకులు ముప్పల శివశంకరరావు, కార్యదర్శిడి హెచ్పిఎస్ నాయకులు పంతగాని మరియాదాసు, తోకల జయమ్మ, పాములమ్మ, శానం సుజాత, గడ్డం కృష్ణ, రత్నరాజు, ఖమ్మంపాడు స్వామి మేరెమ్మ, మరియమ్మ, లక్ష్మి, చిన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు



# జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్




▶▶ హనుమాన్ జంక్షన్ టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ కరాటే స్కూల్ విద్యార్థులు విజయభేరి

▶▶ కోచ్ కట్టా సుధాకర్ కు అభినందనల వెల్లువ

**హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 24 ( మనం న్యూస్ ):** ఈ నెల 22 23 తేదీలలో వైజాగ్ లోని ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు సబ్ జూనియర్ విభాగములో పాల్గొన్న హనుమాన్ జంక్షన్ మరియు తేలప్రోలు టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ అండ్ కరాటే స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. బాలికల విభాగంలో రెండొవ స్థానంలో బి సంతోషిని కే మేఘన, మూడవస్థానంలో కే హారికా ధనలక్ష్మి ,కే శ్రీ వర్షిత,ఏ తీక్షిక గెలుపొందగా బాలురు రెండొవ స్థానం లో కట్టా మనోజ్, షేక్ షఫీయుర్ రెహమాన్ ,మూడవ స్థానం లో బి చోళా సత్య దేవ్, కే లోకేష్ కుమార్ ఏ తేజేశ్వర్ లు విజయభేరి మోగించారు. . అదేవిదంగా కటాస్ విభాగం లో బాలికలు రెండొవ స్థానం లో కే మేఘన మూడవ స్థానం లో కే హారికా ధనలక్ష్మి కే శ్రీ వర్షిత ,ఏ తీక్షిక,బి సంతోషిని గెలుపొందగా బాలురువిభాగంలో మొదటి స్థానం లో ఏ తేజేశ్వర్ మూడవ స్థానం లో కట్టా మనోజ్ షేక్ షఫీయుర్ రెహమాన్, బి చోళా సత్య దేవ్ , కే లోకేష్ కుమార్ గెలుపొందారని సౌత్ ఇండియా వాడకై కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు తెలిపారు. అలాగే టైగర్ పవర్ క్లబ్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ తరుపున ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ గెలుచుకోవడం సంతోషం గా ఉందని ఈ విషయం లో కోచ్ కట్టా సుధాకర్ కృషి అభినందనీయమని అన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో లక్ష్యా విద్యార్థుల ప్రతిభ సిల్వర్ మెడల్ సాధించిన కోట సౌఖ్య

**మనం న్యూస్ కోడూరు 24:** ఈనెల 21, 22, 23 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో కృష్ణాజిల్లా కోడూరు మండలంలోని లక్ష్య పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న పదో తరగతి చదువుతున్న కోట సౌఖ్య ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ను గెలుచుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ విస్సంశెట్టి శివ నాగరాజు సోమవారం తెలిపారు 8వ తరగతి చదువుతున్న వి మారుతి మనిధర్ బ్రాంజ్ (కాంస్య ) మెడల్ ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,



వారికి శిక్షణ ఇచ్చిన కందుల పవన్ ను పాఠశాల డైరెక్టర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ప్రాజెక్ట్ ఓపెన్ రివ్యూ 2.0 ద్వారా నోవా 2 పవర్




**గాంధీనగర్ ఆగస్టు 24 మనం న్యూస్:** ఏఐ ప్లస్ స్మార్ట్ఫోన్ తన నోవా 2 సిరీస్లో కొత్తగా నోవా 2 పవర్ స్మార్ట్ఫోన్ను ప్రకటించింది. ప్రాజెక్ట్ ఓపెన్ రివ్యూ 2.0 కార్యక్రమం ద్వారా మార్కెట్లోకి విడుదలకు ముందే ఫోన్ డిజైన్, రంగులు, చిప్సెట్ వివరాలను కంపెనీ వెల్లడించింది. రివ్యూవర్లు, సాంకేతిక కంటెంట్ సృష్టికర్తలు, జర్నలిస్టులు, టెక్నాలజీ ఔత్సాహికులు, నైతిక హ్యాకర్లు ఈ పరికరాన్ని స్వతంత్రంగా పరీక్షించే అవకాశం కల్పిస్తోంది. గతంలో నిర్వహించిన ప్రాజెక్ట్ ఓపెన్ రివ్యూకు 700కు పైగా రిజిస్ట్రేషన్లు వచ్చిన నేపథ్యంలో రెండో ఎడిషన్లో తొలిసారిగా నైతిక హ్యాకర్లను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. నోవా 2 పవర్ను గోల్డెన్ బ్లూ ఫ్యూజన్, బ్లూ ఫ్యూజన్ రంగుల్లో అందిస్తున్నారు. రెండు రంగుల్లోనూ రెండు విభిన్న వర్ణాలను కలిపే ప్రత్యేకమైన ప్రవాహ ఆకృతి ముగింపు డిజైన్ ఉంది. ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7100 ప్రాసెసర్తో పనిచేస్తుంది. ఏఐ ప్లస్ స్మార్ట్ఫోన్ సీఈవో, నెక్స్ట్ క్వాంటం షిఫ్ట్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మాధవ్ శేత్ మాట్లాడుతూ, పనితీరు, ప్రత్యేకమైన డిజైన్ను కలిపేలా నోవా 2 పవర్ను రూపొందించామని తెలిపారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందేందుకు ముందుగానే స్వతంత్ర పరీక్షలకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఫోన్ ధర, పూర్తి సాంకేతిక వివరాలు, మార్కెట్లో లభ్యతను విడుదలకు సమీపంలో ప్రకటించనున్నట్లు కంపెనీ తెలిపింది.

# టెట్ పరీక్షతో ఉపాధ్యాయుల్లో కరోనా లాంటి కలవరం!

**▸▸ అర్హత మార్కుల్ని 40/45 కు కుదించాలి**

**▸▸ ముప్పాళ్ళ నాగేశ్వరరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు**



గుంటూరు: ఆగస్టు: 24 (మనంప్రతినిధి): దీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారికి టెట్ పరీక్ష, కరోనా లాంటి కలావరానికి గురి చేస్తుందని, అర్హత మార్కుల్ని 40/ 45 కు కుదించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. 150 మార్కులకి 60, 70,90 మార్కులు సాధించాలంటే చిన్న విషయం కాదని, బోధించే పాఠ్యాంశంతో పాటు పలు సబ్జెక్టుల్తో కలిపి ఇచ్చే ప్రశ్నాపత్రం ఈ వయసులో ఉపాధ్యాయులకు విషమ పరీక్ష లాంటిది అన్నారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఈ పరీక్షల్ని ఎదుర్కోవాల్సి ఉందని, మన రాష్ట్రంలో 80 వేల మంది ఈ పరీక్షలు రాసి అర్హత పొందితేనే ఉపాధ్యాయులుగా కొనసాగగలరు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో విషయంలో ఎన్ సి టి ఈ యీ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహించనున్నది.( ఎస్ టి యు) మరియు పలు ఉపాధ్యాయ సంఘాలు అర్హత మార్కులను 40 గా నిర్ణయించమని కోరినప్పటికీని రాష్ట్ర విద్యాశాఖ అందుకు సుమూకత చూపకపోవడం విచారకరమన్నారు. పార్లమెంటులో సుప్రీంకోర్టు తీర్పుని సవరిస్తూ చట్టం చేయించడం లేదా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని 40 లేక 45 మార్కులతో అర్హత సాధించునట్లు పరీక్షలను సులభతరం చేయాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పంజాబ్, మేఘాలయ రాష్ట్రాలు అనుసరించిన పద్ధతులని అధ్యయనం చేసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తగు వెసులుబాటు కల్పించి ఉపాధ్యాయుల సేవలను మెరుగైన పద్ధతుల్లో వినియోగించుకోవాలని ముప్పాళ్ళ కోరారు.

# రామ నామంతో మారుమోగిన కొండూరు

**▸▸ కొండూరు గ్రామంలో జగదాచార్యులు త్రిదండి రామానుజ శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి 70వ తీరు నక్షత్రం పురస్కరించుకొని కన్నుల పండుగ కలశ సౌభాయాత్రలో గ్రామస్తులు**



నందిగామ(కొండూరు),ఆగష్టు24(మనం న్యూస్): జగదాచార్యులు రామానుజ శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్రం ( జన్మదినం ) పురస్కరించుకొని కొండూరు గ్రామంలో ధార్మిక సంఘ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో కలశ శోభాయాత్ర కన్నుల పండుగ జరిగింది.. ధార్మిక సంఘ సభ్యులు మద్ది శ్రీనివాసరావు ఊటుకూరు సత్యనారాయణ గుప్తా, తోట వీరభద్రరావు, మద్ది పుల్లారావు పర్యవేక్షణలో గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిక ప్రత్యేక పూజలుకలశ అర్చనలు వేదోక్తంగా జరిగాయి.. ధార్మిక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పర్యవేక్షణలో గ్రామంలో వాడవాడల శ్రీరామ జయ రామా జయ జయ రామ నామస్మరణతో కలశ. శోభాయాత్ర మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు.. గ్రామస్తులు శోభాయాత్రలో గ్రామ ప్రజలు స్వామివారి కలశంలో బియ్యం వేసి హారతులతో పూజలు చేస్తూ స్వాగతం పలికారు.. ఈ శోభాయాత్రలో ధార్మిక సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.... చిన్న జీయర్ స్వామి 70వ జన్మ దినం పురస్కరించుకుని పలుచోట్ల ధార్మిక సంఘాల సభ్యులు, అండాళ్ గోష్టి సభ్యుల ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు..

# జిఎంసి కౌన్సిల్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక




గుంటూరు నగర పాలక సంస్థ ఆగస్టు :24 (మనం న్యూస్ ప్రతినిధి )ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పీజీఆర్ఎస్లో అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఐ.కిషోర్ తెలిపారు. సోమవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కు అందే ఫిర్యాదుల్లో ఎక్కువగా పారిశుధ్యం,డ్రైనేజీ సమస్యలు,త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించినవే వస్తున్నాయని,వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.అర్జీల పరిష్కారంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే,ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి,ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు.నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా 39 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 4,ప్రజారోగ్య విభాగం 4,అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ,ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్,ఎస్ఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

# కులం కార్డు వెనుక అవినీతిని దాచలేరు

**▸▸ వైసిపి నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును రాజకీయ కక్ష సాధింపుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం**

**▸▸ చట్టం ముందు తప్పు చేసినవారు శిక్షార్హులే**

**▸▸ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు ఆగస్టు : 24 (మనం న్యూస్ ప్రతినిధి): వైఎస్సార్సీపీ నాయకులు మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును రాజకీయ కక్ష సాధింపుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడారు.లిక్కర్ స్కామ్లో చట్టం తన పని తాను చేసుకుంటోంది.గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో జరగని అక్రమం, జరగని కుంభకోణం లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలు నుంచి రేషన్ బియ్యం పంపిణీ వరకు, లిక్కర్ విధానాల నుంచి ప్రభుత్వ విభాగాల వరకు ప్రతిచోటా అవినీతి రాజ్యమేలిందన్నారు.లిక్కర్ స్కా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.నేడు ఆ అక్రమాలపై విచారణ జరుగుతుండగా,చట్టం తన పని తాను చేసుకుంటోందని పేర్కొన్నారు .ఈడీ అరెస్టు సుప్రీంకోర్టు కూడా బెయిల్ నిరాకరణ. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును లిక్కర్ స్కామ్లో కీలక పాత్ర పోషించారనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిందన్నారు. ఈ కేసులో ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయంపై కూడా విచారణ జరుగుతోందని తెలిపారు.ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలను సుప్రీంకోర్టు తిరస్కరించిందని, దేశంలోని అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన ఈడీ మరియు అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాలను కూడా వైఎస్సార్సీపీ రాజకీయ కోణంలో చూపడం విచారకరమన్నారు.

**రాజకీయ కక్ష కాదు చట్టపరమైన చర్య**

కారుమూరి నాగేశ్వరరావు అరెస్టును రాజకీయ కక్ష సాధింపుగా చిత్రీకరించడం పూర్తిగా అవాస్తవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.'తప్పు చేసిన వారు ఎవరైనా శిక్షార్హులే చట్టం ముందు అందరూ సమానమే. ప్రభుత్వం ఎవరినీ ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేయడం లేదు. కానీ అవినీతి చేసిన వారిని చట్టం వదిలిపెట్టదు' అని గళ్ళా మాధవి అన్నారు.కులం కార్డు చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.వైఎస్సార్సీపీ నాయకులు తమ అక్రమాలను సమర్థించుకోవడానికి ప్రతిసారీ కులం కార్డును ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు.ఒక వ్యక్తి అవినీతి ఆరోపణలతో అరెస్టు అయితే దానిని బీసీలు, ఎస్సీలు,బడుగు బలహీన వర్గాలపై దాడిగా చిత్రీకరించడం దురుద్దేశపూర్వక రాజకీయమని విమర్శించారు. 'అక్రమాలకు పాల్పడిన వ్యక్తిని కేవలం అతని కులం ఆధారంగా రక్షించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. చట్టపరమైన చర్యలను కుల కోణంలో చూడటం సరికాదు' అని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అత్యధికంగా కృషి చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తోందని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో బడుగు



బలహీన వర్గాలపై జరిగిన అన్యాయాలను ప్రజలు మరచిపోలేదన్నారు. ఇప్పుడు అదే పార్టీ నాయకులు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఆ వర్గాల పేర్లు ఉపయోగించడం సిగ్గుచేటని విమర్శించారు. లిక్కర్ స్కామ్ బాధిత మహిళలకు సమాధానం చెప్పాలి.లిక్కర్ విధానాల కారణంగా వేలాది కుటుంబాలు నష్టపోయాయని,అనేక మంది మహిళలు తమ కుటుంబ పెద్దలను కోల్పోయారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.లిక్కర్ స్కామ్ వల్ల నష్టపోయిన కుటుంబాలను పరామర్శించకుండా, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని మాత్రమే పరామర్శించడం వైఎస్సార్సీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.వైఎస్సార్సీపీ నాయకులు ప్రతి అరెస్టును రాజకీయ కక్షగా, ప్రతి చట్టపరమైన చర్యను కుట్రగా చిత్రీకరిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని గళ్ళా మాధవి అన్నారు.అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,గత ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పారదర్శక,అవినీతి రహిత పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం,సుపరిపాలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.'మీరు చేసిన పాపాలకు రాజకీయాన్ని అడ్డం పెట్టుకోవద్దు.చట్టం తన పని తాను చేసుకుంటుంది. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకుని, చట్టపరమైన ప్రక్రియను గౌరవించాలి'అని వైఎస్సార్సీపీ నాయకులకు హితవు పలికారు.

# మాతృభాష ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడం అత్యంత కీలకమైన అంశం

**▸▸ డా. గుమ్మా సాంబశివరావు, విశ్రాంత ఉప ప్రధానా చార్యులు, ఆంధ్ర లోయోల కళాశాల**



నందిగామ,ఆగష్టు24(మనం న్యూస్):తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, చైతన్య దీపిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాష మరియు సంస్కృతిని ప్రోత్సహించేందుకు 'తెలుగు భాషా సాంస్కృతిక సారథి - 2026' అను కార్యక్రమం ఆదివారం న నందిగామ అక్షర జూనియర్ కళాశాల ప్రాంగణంలో చిక్కుళ్ళ రాఘవ మాస్టారు అధ్యక్షతన జరిగినది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్ర లోయోల కళాశాల విశ్రాంత ఉప ప్రధానా చార్యులు, డా. గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ, మాతృభాషలో విద్య అనేది నాణ్యమైన విద్యాభ్యాసానికి కీలక అంశం. మాతృభాషలో విద్యాభ్యాసం విద్యార్థుల మెరుగైన జ్ఞాన పరమైన పురోగతికి మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది. కానీ, నేటి సమాజంలో విద్య, ఉద్యోగ, వైజ్ఞానిక అవసరాల కారణంగా మన మాతృ భాష అయిన తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత తగ్గుతూ వస్తోంది. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా, చైతన్య దీపిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాష మరియు సంస్కృతిని ప్రోత్సహించేందుకు 'తెలుగు భాషా సాంస్కృతిక సారథి - 2026' అను కార్యక్రమం నిర్వహించటం శుభ పరిణామం అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలను సన్మానించారు. ఈ కార్యక్రమములో భాగంగా తెలుగు భాషకు సంబంధించిన పలు రకాల పోటీలలో నందిగామ పట్టణంలోని పన్నెండు (12) పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పద్య మంజరి (తెలుగు పద్య గేయం) అను పోటీలో బి. జాహ్నవి (కాకతీయ అపోలో పాఠశాల) మొదటి స్థానంలో, షణ్ముఖ శ్రీ (క్లెవర్ నెస్ట్) రెండొవ స్థానం లో నిలిచారు. వాక్పథ విన్యాసం (వక్తృత్వం) అను పోటీలో రేణు శ్రీ (శ్రీ విద్య పాఠశాల) మొదటి స్థానంలో, భవిష్య (పల్లోటి) రెండొవ స్థానంలో నిలిచారు. వ్యాస రచనా శిల్పం-1 అను పోటీలో బి. సౌమ్య (డి బి హెచ్ గర్ల్స్) మొదటి స్థానంలో, షేక్. సనా(కాకతీయ అపోలో పాఠశాల) రెండొవ స్థానం లో నిలిచారు. వ్యాస రచనా శిల్పం -2 అను పోటీలో అఖిల శ్రీ (శ్రీ విద్య పాఠశాల) మొదటి స్థానంలో, నీహారిక (కాకతీయ అపోలో పాఠశాల) రెండొవ స్థానం లో నిలిచారు. తెలుగు ప్రశ్నాకేళి (క్విజ్) అను పోటీలో శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, కాకతీయ అపోలో పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం సాధించారు. శతక సాధన అను పోటీలో జె. కృష్ణ తేజ్ (ఏ వి ఆర్ పి యం లిటిల్ ఏంజెల్స్) మొదటి స్థానంలో, రోచిర్మయి (క్లెవర్ వెస్ట్) రెండొవ స్థానం లో నిలిచారు. ముగ్గుల పండుగ అను పోటీలో ఏవిఆర్పియం లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, ఏం జి హెచ్ పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం సాధించారు. చివరిగా, అన్ని పోటీలను కలుపుకొని, మొత్తం పన్నెండు (12) పాఠశాలలో కాకతీయ అపోలో పాఠశాల విద్యార్థులు, తరువాత శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు ఎక్కువ బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య దీపిక సంస్థ అధ్యక్షులు మాదాసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చనుమోలు లెనిన్ కుమార్, నిర్వాహకులు దాసరి రామకృష్ణ. అన్నం సతీష్, బాణాల సతీష్, రాజ్యలక్ష్మి, సురేష్, జ్యోతి, గాయత్రి, త్రివేణి మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆక్వా ఫీడ్ బలోపేతం చేసేందుకు గోద్రేజ్ ఆగ్రోవెట్ ప్రణాళికలు

**అమలాపురం,ఆగష్టు, 24,(మనం న్యూస్):** భారత్లోనే అగ్రగామి ఆక్వా ఫీడ్ సంస్థల్లో ఒకటిగా నిలిచేందుకు గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్) భవిష్యత్తు ఆధారిత అభివృద్ధి వ్యూహాన్ని సిద్ధం చేసుకుందని, ఇందులో భాగంగా ఆక్వా ఫీడ్ వ్యాపారాన్ని దీర్ఘకాలికంగా మరింత విస్తరించి, బలోపేతం చేయనున్నట్లు కంపెనీ అభివృద్ధి లక్ష్యాలపై మాట్లాడుతూ గోద్రేజ్ ఆగ్రోవెట్ డైరెక్టర్ సునీల్ తెలిపారు. ఈ వ్యూహంలో భాగంగా, గోద్రేజ్ అగ్రోవెట్ తన ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ డీ), సాంకేతిక ఆవిష్కరణలలో పెట్టుబడులను పెంచి, ఆక్వాకల్చర్ రైతులకు అత్యుత్తమ నాణ్యత గల దాణా అందించనుంది. మేత వినియోగ సామర్థ్యంలో నిరంతరం మెరుగుదల సాధించడంపై కంపెనీ చూపుతున్న దృష్టి వల్ల రైతులకు ఉత్పత్తి వ్యయం తగ్గి, దిగుబడులు మరియు లాభాలు పెరుగుతాయి. ఈ ప్రయత్నాలు కంపెనీ డిస్ట్రిబ్యూటర్ వ్యవస్థను కూడా మరింత బలపరుస్తాయన్నారు. దీనివల్ల భాగస్వాములు రైతులకు మరింత విలువైన పరిష్కారాలను అందిస్తూ, గోద్రేజ్ ఆగ్రోవెట్తో కలిసి లాభదాయకమైన, సుస్థిరమైన వ్యాపారాలను నిర్మించుకోవడానికి మార్గం సుగమమవుతుందని చెప్పారు. 'గోద్రేజ్ ఆగ్రోవెట్కు చేపల మేత వ్యాపారమే అత్యంత ముఖ్యమైన ప్రాధాన్యత అని, మొత్తం యానిమల్ న్యూట్రిషన్ వ్యాపారంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నాం అన్నారు. ఈ వ్యాపారాన్ని రెండంకెల వృద్ధితో పెంచాలని అనుకుంటున్నాం. ఈ లక్ష్యానికి అనుగుణంగానే పెట్టుబడులు పెడుతున్నాం. దీనికి తోడు కొత్త సాంకేతికతను జోడిస్తూ, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్డీ) ప్రయత్నాలు చేస్తున్నాం అన్నారు. మొత్తానికి ఆక్వా ఫీడ్ వ్యాపారంలో ఉన్న అపారమైన అవకాశాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఈ రంగంలో మాకు ఉన్న అభివృద్ధి అవకాశాలు ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. మా లక్ష్యాలు చాలా పెద్దవి, వాటిని సాధించి తీరడానికి మేం కట్టుబడి ఉన్నాం' అని తెలిపారు. అభివృద్ధి వ్యూహంలో భాగంగా, గోద్రేజ్ ఆగ్రోవెట్ తన డిస్ట్రిబ్యూటర్ నెట్వర్క్తో సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందన్నారు.

# నోటీసు జారీ.. ఓటు తొలగింపు కాదు..




- **అత్యంత పారదర్శకంగా నోటీసులపై విచారణ**
- **వాస్తవ నిర్ధారణ తర్వాతే నిర్ణయం.. ఓటర్లకు భరోసా**
- **ఓటుహక్కు పరిరక్షణ కోసమే సర్ సమగ్ర ప్రక్రియ**
- **ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు నమోదుకూ అవకాశం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

(విజయవాడ,మనం బ్యూరో.): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా జారీచేస్తున్న నోటీసులపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నోటీసు జారీ అంటే ఓటు తొలగింపు కాదని, అత్యంత పారదర్శకంగా విచారణ తర్వాతే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. అదేవిధంగా ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు కూడా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.సోమవారం విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలోని అయ్యప్పనగర్ స్వర్ణ వార్డు కార్యాలయం వద్ద జరిగిన సర్ నోటీసుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. అక్కడకు వచ్చిన వారితో మాట్లాడి క్షేత్రస్థాయిలో బీఎల్వోలు, ఏఈఆర్వోలు, ఈఆర్వోల ద్వారా అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటీసు జారీ అనేది వివరాలను పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకునే ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనన్నారు. ఓటుహక్కు పరిరక్షణ కోసమే సర్ సమగ్ర ప్రక్రియ నిర్వహించడం జరుగుతోందని.. దోష రహిత ఓటరు జాబితా లక్ష్యంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటివరకు 1,88,769 నోటీసుల పంపిణీ జరిగిందని.. వీటిలో 61,284 మందికి విచారణ నిర్వహించడం జరిగిందన్నారు. 64,252 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయడం జరుగుతోందన్నారు. ఎవరికి ఏ సందేహమున్నా క్షేత్రస్థాయిలో బీఎల్వోలు సహాయసహకారాలకు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. కొత్తగా ఓటు నమోదుకు వీలుకల్పించే ఫారం-6తో పాటు ఫారం-7, ఫారం-8లు కూడా వారి వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని.. అర్హులైన ప్రతిఒక్కరూ కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను తదితరులు ఉన్నారు.



# పారిశుద్ధ్య ప్రమాణాల్లో ఎటువంటి లోపాలు ఉండరాదు

- **హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లపై ప్రజారోగ్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు**

**విజయవాడ,ఆగష్టు, 24,(మనం న్యూస్):** హోటళ్లు, రెస్టారెంట్లలో పారిశుద్ధ్య ప్రమాణాల్లో ఎటువంటి లోపాలు ఉండరాదని, ఆర్ఓ వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని మాత్రమే అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు స్పష్టం చేశారు. తాగునీటి నాణ్యతపై నిరంతరం అవసరమైన పరీక్షలు నిర్వహించి, నీరు సురక్షితమైనదని నిర్ధారించుకున్న తర్వాతే ప్రజలకు సరఫరా చేయాలని ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలోని గవర్నర్పేట, వన్టౌన్, బందర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ప్రజారోగ్య విభాగం సిబ్బంది హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లలోని వంటగది పరిశుభ్రత, కిచెన్ ప్లాట్ఫామ్, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, వంట సామగ్రి, ఆహార పదార్థాల నిర్వహణ, వంట అనంతరం ఉత్పత్తి అయ్యే వ్యర్థాల తొలగింపు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి, వినియోగదారులకు అందించేలా నిర్వాహకులకు సూచనలు చేశారు.పారిశుద్ధ్య ప్రమాణాలను సక్రమంగా పాటించని సంస్థలపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు, లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని అధికారులు హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రమైన వంటగదిని నిర్వహిస్తూ, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని స్పష్టం చేశారు.ఆర్ఓ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు



తాగునీటి నాణ్యతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన నీటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని మాత్రమే అందించాలని అధికారులు సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, పారిశుద్ధ్య ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో శానిటరీ సూపర్వైజర్లు అహ్మద్, సోమరాజు, రమేష్, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# తేలికపాటి వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



- **పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధులకు అడ్డుకట్ట**
- **మున్సిపల్ కమిషనర్ కే. మనోజ**

**తిరువూరు,ఆగష్టు24(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో తేలికపాటి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కే. మనోజ సూచించారు. వర్షాల కారణంగా పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో అపరిశుభ్రతకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా పారిశుధ్య చర్యలకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో తాగునీటి విషయంలో జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ సూచించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వేడివేడిగా వండిన ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. కలుషిత నీరు, నిల్వ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. వర్షాలు తేలికపాటిగానే ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి అని కే. మనోజ కోరారు. తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలను కొనసాగిస్తున్నట్లు మున్సిపల్ వర్గాలు తెలిపాయి.

## ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును

# అత్యంత బాధ్యతతో పరిష్కరించాలి

- **విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ,ఆగష్టు,24,(మనం న్యూస్):** ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలను కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గతంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని శాఖాధిపతులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను పెండింగ్లో ఉంచకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యకు మూల కారణాలను గుర్తించి పరిష్కారం చూపాలని సూచించారు. మున్సిపల్ సేవల కోసం అందుబాటులో ఉన్న 'పురమిత్ర' యాప్లో నమోదవుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ఒక శాఖకు సంబంధించిన ఫిర్యాదును మరో శాఖకు బదిలీ చేస్తూ కాలయాపన చేయకుండా, అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 15 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలకు సంబంధించిన 9 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ శాఖకు 3, యూసిడి విభాగానికి 1, రెవెన్యూ శాఖకు 1, ఉద్యానవనం శాఖకు సంబంధించి 1 అందినట్లు కమిషనర్కు వివరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన పనితీరుతో విధులు నిర్వహించాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, కె. శకుంతల, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్చార్జి) డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, జె.డి. అమృత్, బి. చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ 2026 హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ,ఆగష్టు,24,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం సాయంత్రం మారుతి నగర్లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఎస్ఐఆర్ 2026లో భాగంగా జరుగుతున్న హియరింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఒక హియరింగ్ను నిర్వహించడంతో పాటు, బీఎల్వోలు నిర్వహిస్తున్న హియరింగ్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ 2026లో భాగంగా అన్మ్యాప్డ్ కేసులకు సంబంధించి అర్హులైన ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నోటీసుల్లో పేర్కొన్న తేదీల్లో హియరింగ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హియరింగ్కు హాజరయ్యే ప్రజలు భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాలను సమర్పించినట్లయితే వారి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన పత్రాలను సమర్పించలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. తద్వారా ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లకు నోటీసులు అందినప్పటికీ, అందులో పేర్కొన్న హియరింగ్ తేదీ దాటిపోయినట్లయితే వారు సంబంధిత ఏఈఆర్ఓ కార్యాలయాన్ని సంప్రదించి, హియరింగ్కు తప్పనిసరిగా హాజరై తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో ఏఈఆర్ఓ, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కే. దుష్యంత్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన పరిష్కారమే.. నిబద్ధతకు నిదర్శనం

- కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సాకారం కావాలి
- ప్రజల సంతృప్తే ఫిర్యాదు పరిష్కారానికి అసలైన కొలమానం
- జిల్లాస్థాయి ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్కు 192 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఆగష్టు, 24,(మనం ప్రతినిధి):** ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును కేవలం అర్జీగా కాకుండా.. ఒక కుటుంబం లేదా వ్యక్తి ఎదుర్కొంటున్న సమస్యగా భావించి సత్వర, నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కారం కాగితాలపై లేదా ఆన్లైన్లో నమోదు చేయడంతో పూర్తికాదని, సమస్యకు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిష్కారం లభించినప్పుడే అది నిజమైన పరిష్కారంగా పరిగణించాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. మొత్తం 192 అర్జీలు అందగా రెవెన్యూ 66, పురపాలక పట్టణాభివృద్ధి 52, పోలీసు 22, పంచాయతీరాజ్కు 17 అర్జీలు రాగా వైద్య ఆరోగ్యం, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖకు ఆరు చొప్పున అర్జీలు అందాయి. వ్యవసాయం, ప్రజా రవాణా, కాలేజీ విద్య, పాఠశాల విద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రహదారులు, భవనాల శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. విద్యుత్, పౌర సరఫరాలు, సహకార, అటవీ, ఆర్ఐవో, గ్రామీణ నీటిసరఫరా, గిరిజన సంక్షేమం శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో సంబంధిత అధికారులు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, సమస్య పరిష్కారమైన తీరును తెలుసుకోవడంతో పాటు వారి సంతృప్తిని నిర్ధారించుకోవాలని సూచించారు. తీసుకున్న చర్యలు, పరిష్కారం వివరాలు స్పష్టంగా ఉండేలా ఎండార్స్మెంట్లు రూపొందించాలని ఆదేశించారు. ప్రజల సంతృప్తే ఫిర్యాదు పరిష్కారానికి అసలైన కొలమానమని.. పాలనపై ప్రజలకు నమ్మకం మరింత పెరగాలంటే ప్రతి ఫిర్యాదుకు నిజమైన, పారదర్శకమైన, క్షేత్రస్థాయి పరిష్కారం అందాలన్నారు. పీజీఆర్ఎస్ను ప్రజలకు అండగా నిలిచే సమర్థవంతమైన వ్యవస్థగా మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషిచేయాలని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు సహా సంబంధిత అధికారులు ఆన్లైన్ సమీక్షలకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, సమీక్షల్లో ప్రస్తావించే ప్రతి అంశంపై స్పష్టమైన వివరాలు అందిస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించా లని ఆదేశించారు. అప్పగించిన బాధ్యతలను నిర్లక్ష్యం చేయకుండా, ఫిర్యాదుల పరిష్కారంలో వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జెడ్పీ సీఈవో జె.అరుణ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జె.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆరోగ్య సేవల పరిశీలన లో డిటిఎఫ్ బృందం

**నందిగామ, ఆగష్టు24(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లాలో డిటిఎఫ్ బృందం ఆరోగ్య సేవల పరిశీలన లో భాగంగా డిటిఎఫ్ లో పర్యవేక్షణ లో భాగంగా సోమవారం నందిగామ యుఎల్బి- స్వర్ణ వార్డు, రైతుపేట మరియు లింగాలపాడు పిహెచ్ సీ పరిధిలో డిటిఎఫ్ టీమ్ పర్యావక్షించారు. ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా టాస్క్ ఫోర్స్(డిటిఎఫ్) బృందం ఆధ్వర్యంలో వివిధ ఆరోగ్య కేంద్రాల్లో మాతా, శిశు ఆరోగ్య సేవలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న ఏఎన్సీ సేవలు, ప్రసవ సేవలు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, రక్తహీనత (ఎనీమియా) నివారణ మరియు చికిత్స, ప్రసవానంతర సేవలు తదితర అంశాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీల్లో రక్తహీనతను తగ్గించేందుకు ప్రతి గర్భిణీని గుర్తించి, హెచ్ బీ స్థాయిని పర్యవేక్షిస్తూ, ఐఎఫ్ఎ చికిత్స, పోషకాహార సూచనలు మరియు నిరంతర ఫాలోఅప్ చేపట్టాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సేవల లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దడంతో పాటు, నాణ్యమైన మాతా, శిశు ఆరోగ్య సేవలను అందించేందుకు సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతి గర్భిణీకి సకాలంలో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, మాతృ మరణాలు మరియు శిశు మరణలు రక్తహీనతను తగ్గించడమే ప్రధాన లక్ష్యం అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాము అధికారి వి. మహేశ్వరావు మరియు జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి, శ్రీమతి రేణుక, సీహెచ్వో కృష్ణ కుమారి, వైద్య అధికారి, జే. నిస్సి, సూపెర్వైజర్ బిక్షాలు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## లీ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మోగా వైద్య శిబిరం

- కీళ్ళు,ఎముకులు సంరక్షణకు వ్యక్తిగత బాధ్యత అవసరం
- ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి
- లీ పౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి









**పరవాడ,అనాకాపల్లి,ఆగష్టు,24,(మనం న్యూస్):** ప్రజల ఆరోగ్యం పై లీ ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి పెడుతుందని,ఎముకలు,కీళ్లు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. గూర్లవానిపాలెం, పరవాడ మండలం, అనాకాపల్లి జిల్లాలోని పోర్టికో కమ్యూనిటీతో కలిసి లీ ఫౌండేషన్ స్థానిక ప్రజల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరం ద్వారా మొత్తం 80 మంది లబ్ధి పొందారు. ఈ శిబిరంలో ఆంత్రోపోమెట్రిక్ కొలతలు , నడుము-నొసలు నిష్పత్తి , హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ షుగర్, రక్తపోటు, శరీర నిర్మాణం , ఎముకల ఖనిజ సాంద్రత పరీక్షలు నిర్వహించడంతో పాటు డాక్టర్, న్యూట్రిషనిస్ట్ మరియు యోగా థెరపిస్ట సలహాలు, సంప్రదింపులు అందించారు. ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ ప్రజలు నిత్యం ఆరోగ్యంగా ఉండే రోజు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎముకలు,కీళ్లు కాపాడుకునేందుకు నాణ్యమైన ఆహారం తప్పనిసరని లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి అన్నారు, ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, డాక్టర్ రాధిక కిరణ్, న్యూట్రిషనిస్టు మాధురి, క్రాంతి, యోగా థెరపిస్ట్ అఖిల్ సూర్య తేజ, లీ టీమ్ మరియు పోర్టికో కమ్యూనిటీ ప్రెసిడెంట్ కాళీప్రసాద్ పాల్గొన్నారు.





# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ ఉద్యోగి‘ అవార్డు అందుకున్న పల్లవికి ఘన సత్కారం



**పామర్రు, ఆగస్టు 24 ( మనం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తూ, విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందిస్తున్న స్థానికగ్రామ సచివాలయం62 సంక్షేమ మరియు విద్యా శాఖ సహాయకురాలు కంఠ మనేని పల్లవి కి ( డబ్ల్యూ ఈ ఏ) సోమవారం ఘన సత్కారం జరిగింది. దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదుగా ఆమె ప్రతిష్టాత్మక ‘ఉత్తమ సచివాలయం ఉద్యోగి‘ అవార్డును అందుకున్నారు.ఆమె అవార్డు గుర్తిస్తూ సచివాలయా విధి నిర్వహణలో ఉన్న ఆమెకు ఏపీ క్రైస్తవ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది తో కలిసి ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ‘ విధి నిర్వహణలో అనే క ఒత్తిడులను అధిగమిస్తూ ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఆమె నిరంతరం శ్రమిస్తున్నారన్నారు . అధికారుల సమన్వయంతో ఆమె అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శం‘ అని కొనియాడారు. అవార్డు గ్రహీత పల్లవి మాట్లాడుతూ: ‘ఈ ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు నాపై బాధ్యతను మరింత పెంచింది. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయడానికి ఇది ఎంతో స్ఫూర్తిని ఇస్తుంది. నాకు సహకరించిన ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి ధన్యవాదాలు‘ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లా బత్తుల, ఉపాధ్యక్షులు టి సాలెం రాజు, కార్యదర్శి కే ప్రసాద్ నాతోపాటు సచివాలయ అడ్మిన్ నరేష్ బాబు,, డిజిటల్ అసిస్టెంట్, హుస్సేన్ సాహెబ్ మహిళా పోలీస్ రాజేశ్వరి స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే పీజీఆరెస్




**నందిగామ,ఆగష్టు24(మనం న్యూస్):**ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన పీజీఆరెస్ కార్యక్రమాన్ని నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నందిగామలో నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 22 వినతులు /ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. శాఖల వారీగా అందిన వినతుల వివరాలు:రెవెన్యూ - 15, సర్వే - 1, మునిసిపాలిటి - 1, ఎక్సైజ్-1, ఎలక్ట్రిసిటీ -1, ఇరిగేషన్ - 1, ట్రాన్స్పోర్ట్ - 1, పోలీస్ - 1, ఆర్డీవో మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వాస్తవస్థితి మేరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి అని తెలియజేయ ఒడమైనది.

# ఎనిమిదేళ్ల బదిలీ చేయగల వారంటీతో ఎస్కార్ట్స్ కుబోటా కొత్త ట్రాక్టర్లు

**గాంధీనగర్ ఆగస్టు 24 మనం న్యూస్:** ఎస్కారట్స్ కుబోటా లిమిటెడ్ 45 హెచ్పీ సామర్థ్యం గల కుబోటా ఎంయూ4502, 50 హెచ్పీ సామర్థ్యం గల కుబోటా ఎంయూ5002 రెండు కొత్త ట్రాక్టర్ మోడళ్లను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టింది. భారతీయ ట్రాక్టర్ మార్కెట్లో కీలకమైన 41-50 హెచ్పీ విభాగంలో కంపెనీ ప్రీమియం యుటిలిటీ ట్రాక్టర్ శ్రేణిని ఇవి మరింత బలోపేతం చేయనున్నాయి. పరిశ్రమలోనే తొలిసారిగా ఈ రెండు మోడళ్లకు ఎనిమిదేళ్ల బదిలీ చేయగల వారంటీని అందిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. యాజమాన్యం మారినా వారంటీ ట్రాక్టర్తోనే కొనసాగుతుందని పేర్కొంది. కుబోటా క్యూక్యూపీ4 జపనీస్ ఇంజిన్తో పాటు 12 ఫార్వర్డ్, 4 రివర్స్ గేర్ల మల్టీ-స్పీడ్ సింక్రోమెష్ గేర్బాక్సు వీటిలో అమర్చారు. డీఎస్ఎస్ సాంకేతికతతో కూడిన పోంపా లిఫ్ట్ ఎగుడుదిగుడు నేలపైనా వ్యవసాయ పనిముట్లను స్థిరంగా ఉంచేందుకు దోహదపడుతుందని కంపెనీ తెలిపింది. పూర్తిస్థాయి ఎల్ఈడీ లైటింగ్, ఫ్లాట్ డెక్, ప్రీమియం బకెట్ సీటు, సస్పెండెడ్ పెడల్స్, పవర్ స్టీరింగ్, సౌకర్యవంతమైన నియంత్రణ వ్యవస్థ వంటి సదుపాయాలను అందించారు. వరి, గోధుమ, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, సోయాబీన్ తదితర పంటల సాగుతో పాటు




రవాణా, వాణిజ్య పనులు, విత్తనాలు వేయడం, దుక్కి దున్నడం, బేలింగ్ వంటి వివిధ పనులకు ఇవి అనుకూలంగా ఉంటాయని కంపెనీ తెలిపింది. ఐదు ఎకరాలు, అంతకంటే ఎక్కువ భూమి కలిగిన రైతులతో పాటు కాంట్రాక్ట్ వ్యవసాయం, కస్టమ్ హైరింగ్ కార్యకలాపాలకు ఇవి ఉపయోగపడతాయని పేర్కొంది. ఎస్కారట్స్ కుబోటా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నందా మాట్లాడుతూ 41-50 హెచ్పీ విభాగంలో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసేందుకు కొత్త మోడళ్లు దోహదపడతాయని అన్నారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటో మాట్లాడుతూ జపనీస్ ఇంజినీరింగ్ సాంకేతికతతో దీర్ఘకాలిక పనితీరు, మన్నికను అందించేలా వీటిని రూపొందించామని తెలిపారు. ట్రాక్టర్ విభాగం చీఫ్ ఆఫీసర్ రాజన్ చుగ్ మాట్లాడుతూ ఎనిమిదేళ్ల బదిలీ చేయగల వారంటీ రైతులకు దీర్ఘకాలిక భరోసాతో పాటు ట్రాక్టర్ పునర్విక్రయ విలువను కాపాడేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

# ఏఈఈ నియామక పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి



**గుంటూరు ఆగస్టు : 24( మనం న్యూస ప్రతినిధి )**ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెకట్స్ హెచ్ఆర్) టీవీఎస్ఎన్ మూర్తి, వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట గ్రామంలోని మలినేని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లు,పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను డైరెక్టర్ పరిశీలించారు.పరీక్షలు పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్శనలో సి ఆర్ డి ఏ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చల్లా రమేష్,టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిబాబు పాల్గొన్నారు.

# పలువురు వైసీపి కార్యకర్తలకు పరామర్శించిన మొండితోక



**నందిగామ,ఆగష్టు 24(మనం న్యూస్):**కీసర గ్రామం లో పెసరమెల్లి జీవరత్నంని పరామర్శ.కీసర గ్రామంలో గుండె శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తన వ్యక్తిగత డ్రైవర్ పెసరమెల్లి రమేష్ తండ్రి జీవరత్నంని,గొట్టెముక్కల గ్రామంలో మంగళపూడి సులోచనని పరామర్శ.కంచికచర్ల మండలం, గొట్టేముక్కల గ్రామం లో శాస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నందిగామ నియోజకవర్గ ఎస్ సీ సెల్ అధ్యక్షుడు మంగళపూడి కోటి బాబు తల్లి మంగళపూడి సులోచన కుమారిని, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పరామర్శించి, తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కాకతీయ- అపోలో పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నందిగామ,ఆగష్టు24(మనం న్యూస్):** నందిగామ పట్టణ స్థాయి తెలుగు భాషా పోటీలలో ఓవరాల్ ఛాంపియన్గా కాకతీయ- అపోలో పాఠశాల విద్యార్థుల ప్రతిభ సాధించారు.తెలుగు భాషా సాంస్కృతిక సారథి 'చైతన్య దీపిక' సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నందిగామ నందు నిర్వహించిన తెలుగు భాషా పోటీలలో కాకతీయ- అపోలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో విజేతలుగా నిలిచారు.



### ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల వివరాలు:

1)పద్య మంజరి (ప్రథమ ), బి. జాహ్నవి (9వ తరగతి ) 2) ప్రశ్నా కేళి (ద్వితీయ )వై. అలేఖ్య (10వ తరగతి ) జె. చాణిక్య (8వ తరగతి ) ఎస్. దుర్గాప్రసాద్ (7వ తరగతి )3) వ్యాసరచన శిల్పం -సీనియర్స్ - ద్వితీయ జి. సన (9వ తరగతి )4) వ్యాసరచన శిల్పం - జూనియర్స్ (ద్వితీయ )కె. నిహారిక (7వ తరగతి )5) వాక్పద విన్యాసం (తృతీయ)వి. శర్వాణి (6వ తరగతి )6) శతక సాధన :- (తృతీయ )టి. తుషార (5వ తరగతి)ద క్లవర్ నెస్ట్ స్కూల్.ఎస్. షణ్ముఖ శ్రీ సంహిత ( పద్యమంజరి, ద్వితీయ)పి. రోచిర్మయి (శతకసాధన, ద్వితీయ)సిబిఎస్సి కాకాతీయ లో ప్రశ్నాకేళి లో తృతీయ త్రైలోక్య.బి 10 వ తరగతిరిషికేష్. బి 8 వ తరగతి సాయి తేజ.కే 7 వ తరగతి తెలుగు భాషా వికాసానికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ముందుగా అభినందించటం జరిగింది. పోటీలలో ప్రతిభ చాటి పాఠశాలలకు ఖ్యాతి తెచ్చిన విద్యార్థులను కాకతీయ-అపోలో విద్యా సంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్ - భారతి, సిబిఎస్సి డైరెక్టర్ కాపా కార్తికేయ, సుష్మాంజని, ది క్లెవర్ నెస్ట్ స్కూల్ డైరెక్టర్ కాపా స్ఫూర్తి విజేతలను, విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# బిజెపి నాయకుడు పత్రి శ్రీనివాస్పై చర్యలు తీసుకోవాలి



**గాంధీనగర్, ఆగస్టు 24 మనం న్యూస్:** ఎస్సీ వైద్యుడిని మోసం చేసి డబ్బులు తీసుకోవడమే కాకుండా, డబ్బులు తిరిగి అడిగితే బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి నాయకుడు పత్రి శ్రీనివాస్పై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు మానికొండ శ్రీధర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గాంధీనగర్ విలేకరుల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యుడు దేవరపల్లి కేశవరావుకు, పత్రి శ్రీనివాస్కు 2019 నుంచి పరిచయం ఉందని, ఆర్థిక లావాదేవీల్లో భాగంగా శ్రీనివాస్ దఫాల వారీగా సుమారు రూ.70 లక్షలు తీసుకున్నారని శ్రీధర్ మాదిగ తెలిపారు. అనంతరం 365 గజాల స్థలం, ఇంటి రిజిస్ట్రేషన్కు సంబంధించి కూడా డబ్బులు చెల్లించారని, రూ.22 లక్షల విలువైన స్కార్పియో వాహనంతో పాటు మరో రూ.30 లక్షలు చెల్లించినట్లు ఆరోపించారు. అయితే ఇంటి, స్థలం రిజిస్ట్రేషన్ విషయంలో సమస్యలు తలెత్తడంతో వైద్యుడు కేశవరావు డబ్బులు, ఆస్తి విషయమై ప్రశ్నించగా బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసులను ఆశ్రయించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు చర్చలు జరిపినా ఫలితం లేకపోయిందన్నారు. వైద్యుడు కేశవరావుతో పాటు మధ్యవర్తిత్వం చేసిన పెద్దలను కూడా బెదిరించినట్లు ఆరోపించారు. ఈ సమావేశంలో వైద్యుడు కేశవరావు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి మార్తంగి సంజయ్ మాదిగ, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడేటి నోవా రాజ్ మాదిగ, కత్తి జోసేఫ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మొక్కను కాపాడాలి



- గ్రీన్ గుంటూర్‌కు ప్రజలు సహకరించాలి
- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి
- త్వరలో ఆడిట్ నిర్వహిస్తాం
- కలెక్టర్ సాయికాంత్ వర్మ

**గుంటూరు, ఆగస్టు 24: (మనంప్రతినిధి)**గ్రీన్ గుంటూరు కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కచ్చితంగా కాపాడాలని, త్వరలో వీటిపై ఆడిట్ కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సీ.ఎం. సాయి కాంత్ వర్మ, సంబంధిత అధికారులను ఆదేశించారు .జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్లో నోటీసులు అందజేసిన వారికి నిర్దేశిత గడువులో హియరింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హియరింగ్కు సంబంధించిన ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు సన్నద్ధతపై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ఓటర్ల గుర్తింపు కార్యక్రమం నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించి, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో కార్డులు లేని యానాది కుటుంబాలను గుర్తించి వారికి ఆధార్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా అవసరమైన గుర్తింపు పత్రాలను సమకూర్చేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గ్రీన్ గుంటూరు కార్యక్రమం పురోగతిని సమీక్షిస్తూ, పచ్చదనం పెంపు, మొక్కల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వీబీజీ రామ్జీ తదితర అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.ఆయా కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ,డిఆర్ఓ షేక్ ఖాజావలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యాపల వాగు సమస్యను పరిష్కరించండి

- మున్సిపల్ కమిషనర్ కు రిటైర్డ్ ఉద్యోగుల వినతి



**జగ్గయ్యపేట ఆగస్టు 24 మనం న్యూస్:** యాపల వాగుతో ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలానే ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వర్షాకాలం మొదలైనందున వ్యాపార వాగు మరోసారి పొంగి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు ను కలిసి వినతిపత్రం అందించారు. రిటైర్డ్ ఉద్యోగులు ధరణికోట వెంకటరమణ ధార వినోద్ బాబు దాసు డేనియల్ ఫకీర్ మహమ్మద్ మొదలగువారు అందించిన వినతి పత్రంలో గడిచిన సంవత్సరాలలో వేపల వాగు పొంగి, వందల కుటుంబాలను అతలాకుతలం చేసిన సంగతి..ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న ప్రజల పరిస్థితిని, మనం చూశాం. సంవత్సర క్రితం వేపల వాగు పొంగి,, ఇళ్ల ను ముంచినటువంటి పరిస్థితుల్లో...ఇన్ఫెక్షన్ వల్ల కొన్ని గంటలలోనే,,అంతు తెలియని విధంగా ఒక పిల్లవాడి, రెండు కాళ్లు తినేయటం..కాళ్లు తీసేయాల్సి రావడం చూసాము.. ఇప్పటికీ దానికి కారణం వైరస్సా.? బ్యాక్టీరియా నా.? కెమికల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చి చేరినటువంటి వ్యర్థ పదార్థాల వల్ల వచ్చిన ఇన్ఫెక్షన్ ఆ..?అనేది విశ్లేషించలేదు. కానీ సంబంధిత బాధ్యత కలిగిన అధికారులు గానీ, ఇతరులు గాని పూడిక తీయటం లాంటి పైపై మెరుగులతోటి సమస్యను ఇంకా జటిలం,చేస్తూనే ఉన్నారు . దీనికి పరిష్కారంగా వివరణ ఇచ్చాము... వేపల వాగులోకి దక్షిణం నుంచి వచ్చేటటువంటి నీరు, దీన్ని ఫీడింగ్ చానల్స్ అంటారు.ఒకటి వాగు నీరు..రెండు వరద నీరుమూడు ఎన్ఎస్పి కాలువల నుంచి వచ్చేటటువంటి నీరు.. మొదటగా వాగు నీరు, వరద నీరు ఎక్కువైపోయి.కోదాడ రోడ్డులో ఓవర్ బ్రిడ్జికి ఇవతల, అనగా తపోవనం స్కూలు, బిఅండ్ బిఫంక్షన్ హాల్ మధ్యలో కాజ్ వే మీద నుంచి ప్రవహించి, ఎర్ర కాలువలో కలుస్తుంది..కానీ ప్రస్తుతం కాజ్వే మాయమైపోయింది. నీరు ప్రవహించే దారులన్నీ మూసివేయబడ్డాయి...తరువాత ఎన్ఎస్పీ కెనాల్స్ మరియు ఎన్ఎస్పీ కెనాల్స్ ప్రవహించే మార్గాలు అన్ని ఆక్రమణకు గురయ్యాయి..ఈ విధంగా ఈ మార్గాల ద్వారా ప్రవహించవలసిన నీరు మొత్తం కూడా ఎగదన్ని, వ్యాపల వాగులో పడుతున్నాయి.. ఇక వేపల వాగు తన పూర్తి స్వరూపాన్ని కోల్పోయి ఆక్రమణలకు గురై, అధికారుల నిర్లక్ష్యం తోటి మేటవేసుకుపోయింది.. ఇంత పెద్ద ఎత్తున చేరిన నీరు వరదల్లో వానా కాలంలోచెరువు గుండా బయటికి పోవాలి.. కానీ ఆ బయటికి పోయే మార్గం మొత్తం ఆక్రమణలతోటి నిండిపోయింది..70 అడుగుల అవుట్ ఫ్లో దారి, పది అడుగులు లోపుకి కుచించుకుపోయింది... విపరీతంగా వచ్చి చేరిన నీరు మొత్తం ఎగదన్ని ఇళ్ళ మీదబడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి..కలిసి పనిచేసి సమస్యను పరిష్కరించవలసినటువంటి శాఖలన్నీ, గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా ప్రవర్తించడమే దీనికి కారణం . కోదాడ రోడ్డు వేస్తున్నటువంటి తీరు దీనికి అద్దం పడుతుంది.. ఇప్పటికైనా మేల్కొని, సమన్వయంతోటి పూర్తిస్థాయి సాంకేతిక విశ్లేషణ చేసి జగ్గయ్యపేట ను కాపాడవలసిందిగా కోరుతున్నాము... లేకుంటే జగ్గయ్యపేట ఎప్పటికీ కోలుకోలేని పరిస్థితుల్లోకి వెళ్ళిపోతుంది, ఎవరి బాధ్యత వారు నిర్వర్తించగలరని వినతి పత్రంలో కోరారు.

# అన్నపర్రు గ్రామంలో జెడ్పీ హైస్కూల్ ను సందర్శించిన పత్తిపాడు ఎమ్మెల్యే

**గుంటూరు పత్తిపాడు ఆగస్టు: 24 (మనం న్యూస్ ప్రతినిధి)** పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామంలో జెడ్పీ హైస్కూల్ ను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు. పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు,మౌలిక వసతులు,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తరగతి గదులు,తాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్,ప్రహరీ తదితర సౌకర్యాలపై ఉపాధ్యాయులు ,సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, సమస్యలు,అవసరాలను అడిగి తెలుసుకున్నారు.నేటి విద్యార్థులే రేపటి సమాజానికి నాయకులు.వారి విద్యాభివృద్ధికి చేసే ప్రతి అడుగు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం

- అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే రామాంజనేయులు

**గుంటూరు పత్తిపాడు ఆగస్టు: 24( మనం న్యూస్ ప్రతినిధి)** ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలం,పాలపర్రు గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు, ప్రజా పాలన ఇంటింటికీ అభివృద్ధి కార్యక్రమంలో గౌరవ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా . బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రైతులు, మహిళలు,యువత, విద్యార్థులు,వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని,రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం,విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు.గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, కరపత్రాలను అందజేస్తూ ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,గ్రామ స్థాయి నాయుకులు పాల్గొన్నారు.



# దొంతి రెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన సర్ కార్యక్రమంపై కీలక భేటీ



మంగళగిరి, ఆగస్టు 24, మనం న్యూస్ః మంగళగిరి నియోజక వర్గంలో ఖఐఖ కార్యక్రమం నిర్వహణపై మండల, టౌన్ అధ్యక్షులు మరియు ఖఐఖ ప్రోగ్రామ్ ఇంచార్జ్‌తో నియోజకవర్గ సమన్వ యకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన, ౖఖఇ ఇంచార్జ్ దొంతిరెడ్డి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో కీలక భేటీ నిర్వహించారు.ఈ సమావేశంలో ఖఐఖ కార్యక్రమం పురోగతి, ఓటర్ల నమోదు-్ఎరిశీలన, బూత్ స్థాయి కార్యాచరణపై నాయకులకు కీలక సూచనలు చేశారు.ప్రతి బూత్లో ృట్ఛజ్ట గ్సౌట ఔజీట్టను క్షుణ్ణంగా పరిశీలిం చి, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవా లి.కొత్త ఓటర్లను ఊౌటర్ఖు-6 ద్వారా నమోదు చేయించా లి. ఊౌటర్ఖు-7 అభ్యంతరాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ్ఖజ్ఞ్ఖభీ గ్సౌట ఔజీట్టలోని ఓటర్లను పరిశీలించి, అర్హు లైన వారి వివరాలను వెంటనే ఖఐఖ గ్సౌట ఖౌర్ఖుకు తెలియజే యాలి.నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన డాక్యు మెంట్లతో నిర్ణీత గడువులో అధికారులను సంప్రదిం చేలా సహకరించాలి. ప్రతి బూత్కు సంబంధించిన వివరాలను క్రమ బద్ధంగా నమోదు చేసి ఎప్పటిక ప్పుడుసమాచారం అందించాలి.ఈ నెల 31వ తేదీ గడువు దృష్ట్యా ప్రతి ఆఔఅ అప్రమత్తంగా, బాధ్యతతో పనిచేసి ఖఐఖ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని తెలియచే శారు.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట, ఆగస్టు 24 (మనం న్యూస్ ప్రతినిధి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్పష్టం చేశారు. 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం ఆయన 14వ వార్డులో గడప గడపకూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం కూటమికి ప్రజలు రికార్డు స్థాయి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని కొనియాడారు. ఐదేళ్లపాటు ఎన్నో కష్టనష్టాలను ఓర్చి పార్టీ జెండాను మోసిన నాయకులు, కార్యకర్తల శ్రమ, ప్రజల నమ్మకమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. గ్రామంలో చిన్న, సన్నకారు రైతులతో పాటు పూల తోటల సాగు, వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న అనేక కుటుంబాలు ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ', 'తల్లికి వందనం' వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, విద్యార్థులకు కొండంత అండగా నిలుస్తున్నాయని వివరించారు. సంక్షేమ ఫలాలు అందుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.14 వార్డు లోని సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొత్త కిరణ్, క్రాంతి, సతీష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు,14వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేమల్లె గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో పాల్గొన్న విప్ ,ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 24 ( మనం న్యూస్ ):** అభివృద్ధిలో రాజకీయాలకు తావు లేకుండా గన్నవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్నీ సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం రెమల్లె గ్రామంలో సోమవారం నిర్వహించిన 'రెండేళ్ల పాలన-అభివృద్ధి-సంక్షేమం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా వివరించారు. గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి,రూ.7 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ.2024 సార్వత్రిక ఎన్నికల్లో రెమల్లె గ్రామం నుంచి కూటమికి 195 ఓట్ల మెజారిటీ వచ్చిందని తెలిపారు. గతంలోనూ తెలుగుదేశం పార్టీకి గ్రామంలో ఆధిక్యం లభించిందని గుర్తుచేశారు. రాజకీయ పార్టీల్లో భిన్నాభిప్రాయాలు, వర్గాలు ఉండటం సహజమేనని, అయితే అంతిమంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. రానున్న సర్పంచి, ఎంపీటీసీ ఎన్నికల్లో గ్రామంలో పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. తనకు ఓట్లు ఎక్కువగా వచ్చిన గ్రామాలకే అభివృద్ధి పరిమితం చేయకుండా, ఎన్నికల్లో ప్రతికూల ఫలితం వచ్చిన గ్రామాలపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. మడిచర్ల లాంటి గ్రామంలో తనకు ప్రతికూల ఫలితం వచ్చినప్పటికీ రూ.5.70 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, నాగవరప్పాడులోనూ ఇదే విధంగా పనులు చేస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులకు తాను వ్యతిరేకమని ప్రజల అవసరాలే అభివృద్ధికి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రేమల్లె గ్రామంలో ఇప్పటివరకు రూ.2.91 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ.2.40 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని యార్లగడ్డ తెలిపారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక వసతులపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. బాపులపాడు మండలంలోని చెరువులను పరిరక్షించేందుకు చర్యలు చేపడుతున్నామని యార్లగడ్డ తెలిపారు. చెరువుల్లో ఆక్రమణలు, పూడిక సమస్యలను పరిష్కరించి వాటిని పునరుద్ధరించేందుకు కలెక్టర్తో మాట్లాడినట్లు చెప్పారు. సూరంపల్లి, గోపవారిగూడెం తదితర గ్రామాల్లోని చెరువులను పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆక్రమణలకు గురైన చెరువుల వివరాలను పరిశీలించి వాటిని పునరుద్ధరించేలా చర్యలు చేపడతామని చెప్పారు. బాపులపాడు మండలంలోని కొత్తపల్లి, ఆంపాపురం తదితర ప్రాంతాల్లో సుమారు 350 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లకు చర్యలు తీసుకుంటున్నామని యార్లగడ్డ తెలిపారు. త్వరలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేసినట్లు చెప్పారు. గ్రామస్థులు తన దృష్టికి తీసుకొచ్చిన చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న పరిశ్రమల నుంచి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించుకునేందుకు స్థానిక నాయకులు చొరవ చూపాలని యార్లగడ్డ సూచించారు. ''మన గ్రామంలో పరిశ్రమ ఏర్పాటు చేసినప్పుడు, ఆ సంస్థ నుంచి గ్రామానికి ఏమి చేశారో అడిగే హక్కు ప్రజలకు ఉంది. సీఎస్ఆర్ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేలా పరిశ్రమల యాజమాన్యాలను కోరాలని అన్నారు. గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని పలుమార్లు సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నానని యార్లగడ్డ తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సేవా స్ఫూర్తితో చిర్రావూరు లూథరన్ చర్చ్ అభివృద్ధికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన కొమ్మారెడ్డి కిరణ్ (నాని)

**తాడేపల్లి, ఆగస్టు 24, మనం న్యూస్ః** మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో చిర్రావూరు గ్రామంలోని లూథరన్ చర్చ్ అభివృద్ధి పనులకు టీడీపీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు,తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ (నాని) రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం చర్చి పెద్దల సమక్షంలో పాస్టర్కు ఈ మొత్తాన్ని అందించారు.ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ (నాని) మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ సేవా స్ఫూర్తితో చర్చి అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. చిర్రావూరు గ్రామంలోని లూథరన్ చర్చ్ అభివృద్ధికి భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటా మని చెప్పారు. అనంతరం కొమ్మారెడ్డి కిరణ్ (నాని)ను చర్చి సంఘ పెద్దలు శాలు వాతో ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కొంక ముసలయ్య, ఉపాధ్యక్షులు మొక్కపాటి నాని, మొక్క పాటి యేసుప్రసాద్,దనేకుల సుబ్బారావు,పిల్లి రమేష్, జెట్టి రవీంద్ర, మానేపల్లి సురేష్, సంఘ పెద్దలు సంకూరు సారత్ బాబు, కొంక కోటేశ్వరరావు, మానేపల్లి ఏసుబాబు, సుదర్శన్, కూరపాటి శేషయ్య, జెట్టి అనిల్, రమణ, గురుంగి సాంబ య్య, బోజింగ్కి ఏసుబాబు తదితర గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# రైతుల అనుమతి లేకుండా విల్లా ప్రాజెక్టుకు అనుమతులు

**తాడేపల్లి, ఆగస్టు 24, మనం న్యూస్ః**తమ సమ్మతి లేకుండా విల్లా ప్రాజెక్టుకు అనుమ తులు తీసుకున్నారని ఆరోపిస్తూ తాడేపల్లికి చెందిన రైతులు మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. 2016-17లో విష్ణు ప్రియా వెంచర్స్ అండ్ డెవలపర్స్ అధినేత అరిమిల్లి రామ కృష్ణతో తాము స్వచ్ఛందం గా డెవలప్మెంట్ అగ్రి మెంట్ చేసుకున్నామని ఫిర్యాదులో తెలిపారు. ఎకరానికి నాలుగు విల్లాలు, 25 లక్షల రూపాయల అడ్వాన్స్ ఇచ్చే ప్రాతిపదికన ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. అయితే ఒప్పందం జరిగిన తర్వాత గత పదేళ్లుగా డెవలపర్ ఎలాంటి పనులు చేపట్ట కుండా కాలయాపన చేశారని ఆరోపించారు.తాజాగా రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే 90 ఎకరాలకు కార్పొరేషన్ లో ఫీజులు చెల్లించి అప్రూవల్స్ తెచ్చుకున్నార ని, బీఎస్ఆర్ కంపెనీతో టైఅప్ అయ్యామని చెబుతూ జరిగిన సమావే శంలో రైతులను మాట్లాడ నివ్వకుండా రేపటి నుంచే భూములు ఖాళీ చేయా లంటూ సెక్యూరిటీ సిబ్బం దితో చెప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.పదేళ్ల క్రితం నాటి రేషియో ప్రకారం ఇప్పుడు పనులు చేయడా నికి తమకు ఇష్టం లేదని ఆయన స్పష్టం చేశారు. రైతుల అనుమతి లేకుండా ఎలాంటి పర్మిషన్లు ఇవ్వవద్దని, ఇప్పటికే ఇచ్చిన అప్రూవల్స్ను తక్షణమే నిలిపివేయాలని కమిషనర్ను కోరారు. తాము సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములను బలవంతంగా ఖాళీ చేయించే ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

